మంద బుద్ధులని సైతం మహా జ్ఞానులుగా చేసే సరస్వతీ కవచం

గణపతి ప్రార్థన:

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే
సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః।
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః
ధూమ్రకేతుః గణాధ్యక్షో ఫాలచంద్రో గజాననః।
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః
షోడశైతాని నామాని యః పఠేత్ శృణుయాదపి ।
విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా।
సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్య న జాయతే।
॥ శ్రీమహాగణాధిపతయే నమః ॥

1. ఓం శ్రీం హ్రీం సరస్వ త్యై స్వాహా -శిరో మే పాతు సర్వతః
2. ఓం శ్రీం వాగ్దేవతాయై స్వాహా -ఫాలం మే సర్వదాఽవతు
3. ఓం హ్రీం సరస్వత్యై స్వాహేతి శ్రోత్రే పాతు నిరంతరమ్
4. ఓం శ్రీం హ్రీం భగవత్యై సరస్వత్యై స్వాహా నేత్రయుగ్మం సదాఽవతు
5. ఓం ఐం హ్రీం వాగ్వాదిన్యై స్వాహా నాసాం మే సర్వదాఽవతు
6. ఓం హ్రీం విద్యాదిష్ఠాతృదేవ్యై స్వాహా ఓష్ఠం సదాఽవతు
7. ఓం శ్రీం హ్రీం బ్రాహ్మ్యై స్వాహేతి దంతపంక్తిం సదాఽవతు
8. ఓం ఐం ఇత్యేకాక్షరో మంత్రో మమ కంఠం సదాఽవతు
9. ఓం శ్రీం హ్రీం పాతుమే గ్రీవాం స్కంధౌ మే శ్రీం సదాఽవతు
10. ఓం హ్రీం విద్యా ధిష్ఠాతృదేవ్యై స్వాహా మే పాతు నాభికామ్
11. ఓం హ్రీం క్లీం వాణ్యై స్వాహేతి మమ హస్తౌ సదాఽవతు
12. ఓం సర్వ వర్ణాత్మికాయై పాదయుగ్మం సదాఽవతు
13. ఓం వాగధిష్ఠాతృ దేవ్యై స్వాహా సర్వాంగం సదాఽవతు

Note: ఽ ఈ గుర్తు ఉన్న చోట, ముందు అక్షరానికి ఎక్కువ దీర్ఘం ఇస్తే "అవతు" అవుతుంది. ఉ.దా : సదాఽవతు = సదా అవతు (ఎల్లప్పుడూ కాపాడుగాక)

14. ఓం సర్వ కంఠ వాసిన్యై స్వాహా ప్రాచ్యాం సదాఽవతు

15. ఓం సర్వ జిహ్వాగ్ర వాసిన్యై స్వాహా అగ్ని దిశి రక్షతు

16. ఓం హ్రీం శ్రీం క్లీం సరస్వత్యై బుధ జనన్యై స్వాహా సతతం మంత్రరాజోఽయం దక్షిణే మాం సదాఽవతు

17. ఓం ఐం హ్రీం శ్రీం త్ర్యక్షరో మంత్రో నైరృత్యాం సర్వదాఽవతు

18. ఓం ఐం హ్రీం జిహ్వాగ్ర వాసిన్యై స్వాహా మాం వారుణేఽవతు

19. ఓం సర్వాంబికాయై స్వాహా వాయవ్యే మాం సదాఽవతు

20. ఓం ఐం శ్రీం క్లీం గద్యవాసిన్యై స్వాహా మాం ఉత్తరేఽవతు

21. ఓం ఐం సర్వ శాస్త్ర వాసిన్యై స్వాహా - ఈశాన్యాం సదాఽవతు

22. ఓం హ్రీం సర్వపూజితాయై స్వాహాచోర్ధ్వం సదాఽవతు

23. ఓం హ్రీం పుస్తక వాసిన్యై స్వాహా -అధోమాం సదాఽవతు

24. ఓం గ్రంథబీజ స్వరూపాయై స్వాహా మాం సర్వతోఽవతు



Note: ఽ ఈ గుర్తు ఉన్న చోట, ముందు అక్షరానికి ఎక్కువ దీర్ఘం ఇస్తే "అవతు" అవుతుంది.
ఉ.దా : సదాఽవతు = సదా అవతు (ఎల్లప్పుడూ కాపాడుగాక)

॥ శ్రీలక్ష్మ్యష్టోత్తరశతనామస్తోత్రమ్ ॥

దేవ్యువాచ –

దేవదేవ మహాదేవ త్రికాలజ్ఞ మహేశ్వర ।
కరుణాకర దేవేశ భక్తానుగ్రహకారక ॥ 1

అష్టోత్తరశతం లక్ష్మ్యాః శ్రోతుమిచ్ఛామి తత్త్వతః ।

ఈశ్వర ఉవాచ –

దేవి సాధు మహాభాగే మహాభాగ్యప్రదాయకం ।
సర్వైశ్వర్యకరం పుణ్యం సర్వపాపప్రణాశనం ॥ 2 ॥

సర్వదారిద్ర్యశమనం శ్రవణాద్భుక్తిముక్తిదం ।
రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్గుహ్యతమం పరం ॥ 3 ॥

దుర్లభం సర్వదేవానాం చతుఃషష్టికలాస్పదం ।
పద్మాదీనాం వరాంతానాం విధీనాం నిత్యదాయకం ॥ 4

సమస్తదేవసంసేవ్యమణిమాద్యష్టసిద్ధిదం ।
కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకం ॥ 5

తవ ప్రీత్యాద్య వక్ష్యామి సమాహితమనాః శృణు । 6

ధ్యానం –

వందే పద్మకరాం ప్రసన్నవదనాం సౌభాగ్యదాం భాగ్యదాం ।
హస్తాభ్యామభయప్రదాం మణిగణైర్నానావిధైర్భూషితాం ॥
భక్తాభీష్టఫలప్రదాం హరిహరబ్రహ్మాదిభిః సేవితాం ।
పార్శ్వే పంకజశంఖపద్మనిధిభిర్యుక్తాం సదా శక్తిభిః ॥ 7

సరసిజనయనే సరోజహస్తే ధవలతరాంశుకగంధమాల్యశోభే ।
భగవతి హరివల్లభే మనోజ్ఞే త్రిభువనభూతికరి ప్రసీద మహ్యం॥ 8

స్తోత్రం –

ప్రకృతిం వికృతిం విద్యాం సర్వభూతహితప్రదాం ।

శ్రద్ధాం విభూతిం సురభిం నమామి పరమాత్మికాం ॥ 9

వాచం పద్మాలయాం పద్మాం శుచిం స్వాహాం స్వధాం సుధాం ।
ధన్యాం హిరణ్మయీం లక్ష్మీం నిత్యపుష్టాం విభావరీం ॥ 10

అదితిం చ దితిం దీప్తాం వసుధాం వసుధారిణీం ।
నమామి కమలాం కాంతాం కామాక్షీం క్రోధసంభవాం ॥ 11

అనుగ్రహపరాం బుద్ధిమనఘాం హరివల్లభాం ।
అశోకామమృతాం దీప్తాం లోకశోకవినాశినీం ॥ 12

నమామి ధర్మనిలయాం కరుణాం లోకమాతరం ।
పద్మప్రియాం పద్మహస్తాం పద్మాక్షీం పద్మసుందరీం ॥ 13

పద్మోద్భవాం పద్మముఖీం పద్మనాభప్రియాం రమాం ।
పద్మమాలాధరాం దేవీం పద్మినీం పద్మగంధినీం ॥ 14

పుణ్యగంధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభాం ।
నమామి చంద్రవదనాం చంద్రాం చంద్రసహోదరీం ॥ 15

చతుర్భుజాం చంద్రరూపామిందిరామిందుశీతలాం ।
ఆహ్లాదజననీం పుష్టిం శివాం శివకరీం సతీం ॥ 16

విమలాం విశ్వజననీం తుష్టిం దారిద్ర్యనాశినీం ।
ప్రీతిపుష్కరిణీం శాంతాం శుక్లమాల్యాంబరాం శ్రియం ॥ 17

భాస్కరీం బిల్వనిలయాం వరారోహాం యశస్వినీం ।
వసుంధరాముదారాంగీం హరిణీం హేమమాలినీం ॥ 18

ధనధాన్యకరీం సిద్ధిం స్త్రైణ సౌమ్యాం శుభప్రదాం ।
నృపవేశ్మగతానందాం వరలక్ష్మీం వసుప్రదాం ॥ 19

శుభాం హిరణ్యప్రాకారాం సముద్రతనయాం జయాం ।
నమామి మంగలాం దేవీం విష్ణువక్షఃస్థలస్థితాం ॥ 20

విష్ణుపత్నీం ప్రసన్నాక్షీం నారాయణసమాశ్రితాం ।

దారిద్ర్యధ్వంసినీం దేవీం సర్వోపద్రవహారిణీం ॥ 21

నవదుర్గాం మహాకాలీం బ్రహ్మవిష్ణుశివాత్మికాం ।
త్రికాలజ్ఞానసంపన్నాం నమామి భువనేశ్వరీం ॥ 22

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూతసమస్తదేవవనితాం లోకైకదీపాంకురాం ।
శ్రీమన్మందకటాక్షలబ్ధవిభవబ్రహ్మేంద్రగంగాధరాం త్వాం
త్రైలోక్యకుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం ॥ 23

మాతర్నమామి కమలే కమలాయతాక్షి
శ్రీవిష్ణుహృత్కమలవాసిని విశ్వమాతః ।
క్షీరోదజే కమలకోమలగర్భగౌరి
లక్ష్మి ప్రసీద సతతం నమతాం శరణ్యే ॥ 24

ఫలశ్రుతి –

త్రికాలం యో జపేద్విద్వాన్ షణ్మాసం విజితేంద్రియః ।
దారిద్ర్యధ్వంసనం కృత్వా సర్వమాప్నోత్యయత్నతః ॥ 25

దేవీనామసహస్రేషు పుణ్యమష్టోత్తరం శతం ।
యేన శ్రియమవాప్నోతి కోటిజన్మదరిద్రతః ॥ 26

భృగువారే శతం ధీమాన్ పఠేద్వత్సరమాత్రకం ।
అష్టైశ్వర్యమవాప్నోతి కుబేర ఇవ భూతలే ॥ 27

దారిద్ర్యమోచనం నామ స్తోత్రమంబాపరం శతం ।
యేన శ్రియమవాప్నోతి కోటిజన్మదరిద్రితః ॥ 28

భుక్త్వా తు విపులాన్ భోగానస్యాః సాయుజ్యమాప్నుయాత్ ।
ప్రాతఃకాలే పఠేన్నిత్యం సర్వదుఃఖోపశాంతయే ।
పఠంస్తు చింతయేద్దేవీం సర్వాభరణభూషితాం ॥ 29

॥ ఇతి శ్రీలక్ష్మ్యష్టోత్తరశతనామస్తోత్రమ్ సంపూర్ణమ్ ॥

* * *

Narasimha Kavacham by Prahlada

ప్రహ్లాద కృత నరసింహ కవచం

ధ్యానం

ధ్యాత్వా నృసింహం దేవేశం హేమసింహాసన స్థితం
వివృతాస్యం త్రినయనం శరదిందు సమప్రభమ్

లక్ష్మ్యాలింగిత వామాంగం విభూతిభిర్ ఉపాశ్రితం
చతుర్భుజం కోమలాంగం స్వర్ణ కుండల శోభితమ్

సరోజ శోభితోరస్కం రత్నకేయూరముద్రితమ్
తప్తకాంచన సంకాశం పీతనిర్మల వాససం

ఇంద్రాది సురమౌళిస్థ: స్ఫురన్ మాణిక్య దీప్తిభిః
విరాజిత పదద్వంద్వం శంఖచక్రాది హేతిభిః

గరుత్మతా చ వినయాత్ స్తూయమానం ముదాన్వితమ్
స్వహృత్ కమల సంవాసం కృత్వా తు కవచం పఠేత్

కవచం

నృసింహో మే శిరః పాతు లోక రక్షార్థ సంభవః
సర్వగోఽపి స్తంభవాసః ఫాలం మే రక్షతు ధ్వనిమ్

నృసింహో మే దృశౌ పాతు సోమసూర్యాగ్ని లోచనః
స్మృతిం మే పాతు నృహరిర్ మునివర్య స్తుతి ప్రియః

నాసాం మే సింహనాసస్తు ముఖం లక్ష్మీముఖప్రియః
సర్వవిద్యాధిపః పాతు నృసింహో రసనాం మమ

వక్త్రం పాత్విందువదనః సదా ప్రహ్లాదవందితః
నృసింహః పాతు మే కంఠం స్కంధౌ భూభరణాంత కృత్

దివ్యాస్త్ర శోభిత భుజో నృసింహః పాతు మే భుజౌ
కరౌ మే దేవవరదో నృసింహః పాతు సర్వతః

హృదయం యోగి సాధ్యశ్చ నివాసం పాతు మే హరిః
మధ్యం పాతు హిరణ్యాక్ష వక్షః కుక్షి విదారణః

నాభిం మే పాతు నృహరిః స్వనాభి బ్రహ్మసంస్తుతః
బ్రహ్మాండ కోటయః కట్యాం యస్యాసౌ పాతు మే కటిమ్

గుహ్యం మే పాతు గుహ్యానాం మంత్రాణాం గుహ్యరూపధృక్
ఊరూ మనోభవః పాతు జానునీ నరరూప ధృక్

జంఘే పాతు ధరాభారహర్తా యోఽసౌ నృకేసరీ
సురరాజ్యప్రదః పాతు పాదౌ మే నృహరీశ్వరః

సహస్రశీర్షా పురుషః పాతు మే సర్వశస్తనుమ్

మహోగ్రః పూర్వతః పాతు మహావీరాగ్రజోఽగ్నితః
మహావిష్ణుర్దక్షిణే తు మహాజ్వాలస్తు నైరృతౌ

పశ్చిమే పాతు సర్వేశో దిశి మే సర్వతోముఖః
నృసింహః పాతు వాయవ్యాం సౌమ్యాం భూషణవిగ్రహః

ఈశాన్యాం పాతు భద్రో మే సర్వమంగళదాయకః
సంసారభయదః పాతు మృత్యోర్మృత్యుర్ నృకేసరీ

స్తుతి

గర్జంతం గర్జయంతం నిజభుజపటలం స్ఫోటయంతం హటంతం
రూప్యంతం తాపయంతం దివి భువి దితిజం క్షేపయంతం క్షిపంతమ్
క్రందంతం రోషయంతం దిశి దిశి సతతం సంహరంతం భరంతం
వీక్షంతం ఘూర్ణయంతం శర నికర శతైర్ దివ్య సింహం నమామి

ఓమ్

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమ్

తెలుగు టీక

చతుర్థ సంస్కరణము **2015**

ప్రతులు **3000**

సర్వహక్కులు రచయితవి

మూల్యము రూ. **25**

మా తండ్రిగారు బ్రహ్మశ్రీ రాణి నృసింహ శాస్త్రిగారి దివ్య పాద పద్మములకు సాష్టాంగ ప్రణామములతో

ప్రాప్తి స్థానము : బ్రహ్మవిద్యాకుటీర్, **501**, డెక్కన్ కార్నర్ బిల్డింగు,

డైమండ్ పాయింట్, సికింద్రాబాదు - **500 009**.

ఫోను : **2750 2035**

ముద్రణ :

శివ సాయి గ్రాఫిక్స్, **6-2-981**, ప్లాటు నెం.**505,506**.

5 వ అంతస్తు, మారుతి ప్లాజా, షాదాన్ కాలేజి వద్ద

ఖైరతాబాదు

హైదరాబాదు - **500 004.**

ఫోను: **98490 07378/ 040- 2330 8772**

శ్రీగణేశాయ నమః

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రము

శ్రీ శంకరాచార్య విరచితము

(తత్త్వప్రకాశికా టీక)

ధ్యాన శ్లోకములు

మౌనవ్యాఖ్యాప్రకటితపరబ్రహ్మతత్త్వం యువానం
వర్షిష్ఠాంతేవసదృషిగణైరావృతం బ్రహ్మనిష్ఠైః ।
ఆచార్యేంద్రం కరకలితచిన్ముద్రమానందరూపం
స్వాత్మారామం ముదితవదనం దక్షిణామూర్తిమీడే ।। 1

మౌనవ్యాఖ్యాప్రకటితపరబ్రహ్మతత్త్వమ్ : మౌనవ్యాఖ్యా - మౌనముగా చేయబడిన వ్యాఖ్యానముచే, ప్రకటిత - స్పష్టము చేయబడిన, పరబ్రహ్మ తత్త్వమ్ - పరబ్రహ్మయొక్క స్వరూపము కలిగినట్టియు, యువానమ్ - యువకుడైనట్టియు, బ్రహ్మనిష్ఠైః - బ్రహ్మనిష్ఠులగునట్టియు, వర్షిష్ఠ-అంతేవసద్-ఋషిగణైః : వర్షిష్ఠ - వృద్ధులైనట్టియు, అంతేవసద్ - శిష్యులైన, ఋషి - మహర్షులయొక్క, గణైః - సమూహములచే, ఆవృతమ్ - చుట్టు వారబడి యున్నట్టియు, ఆచార్య-ఇంద్రమ్ - ఆచార్యులలో శ్రేష్ఠుడైనట్టియు, కరకలితచిత్-ముద్రమ్ - చేతియందు విలసిల్లుచున్న జ్ఞానముద్ర కలిగినట్టియు, ఆనందరూపమ్ - ఆనందస్వరూపుడైనట్టియు, స్వాత్మారామమ్ - స్వాత్మానందము ననుభవించునట్టియు, ముదితవదనమ్ - ఆనందముతో నిండిన ముఖము గల, దక్షిణామూర్తిమ్ - దక్షిణామూర్తిని, ఈడే - స్తోత్రము చేయుచున్నాను.

పరమేశ్వరుడు ధర్మసంస్థాపనము కొరకు అవతరించును. ధర్మము ప్రవృత్తి మరియు నివృత్తి రూపంబున ద్వివిధము. ప్రవృత్తిరూప ధర్మమును రక్షించుటకు రామాద్యవతారములు కలిగినవి. నివృత్తిరూప ధర్మ

మును జ్ఞానోపదేశము ద్వారా రక్షించుట దక్షిణామూర్త్యవతారమునకు ప్రయోజనము. సదాశివుడు గురు రూపమును దాల్చి కైలాసమునందు దక్షిణముఖముగా నుపవిష్టుడై జ్ఞానోపదేశము చేసెను. ఇదియే దక్షిణామూర్త్యవతారము.

దక్షిణామూర్తి యువకుడు. ఆయన శిష్యులగు మునులందరు ముదుసలులు. జ్ఞానమునకు వయస్సుతో సంబంధము లేదు. తేజసాం హి న వయస్సమీక్ష్యతే. గురువు శిష్యునకు చేయు ఉపదేశము ఉపన్యాస రూపమున లేదు. ఆ జ్ఞానోపదేశములో మాటలకు తావే లేదు. దక్షిణామూర్తి యొక్క ప్రసన్న దృక్కులు ప్రసరించినంత మాత్రముననే, శిష్యులయొక్క అజ్ఞానము నష్టమై, జ్ఞానము ఆవిర్భవించుచున్నది.

మానవలోకమునకు జ్ఞానభిక్షను పెట్టిన ఆచార్యులు మహర్షులు. ఆ మహర్షులకు జ్ఞానమును ప్రసాదించిన ఆచార్యుడు గనుక, దక్షిణామూర్తి ఆచార్యేంద్రుడు.

దక్షిణామూర్తి జ్ఞానావతారము గనుక, ఆయన హస్తము జ్ఞానముద్రాంకితమై యుండును. లౌకికశ్రేయస్సులనిచ్చే దేవతల హస్తములు వరదముద్రాంకితములై యుండుట ప్రసిద్ధము. అలౌకిక శ్రేయస్సు, అనగా మోక్షమునిచ్చు దైవము కనుక, దక్షిణామూర్తి చిన్ముద్రను ధరించును.

బ్రహ్మజ్ఞానము వలన జనించు ఆనందము బ్రహ్మకంటె అతిరిక్తము కాదు. అదియు బ్రహ్మస్వరూపమే. కాన, దక్షిణామూర్తి ఆనందరూపుడు.

నిత్యసమాధిస్థితుడగు పరమేశ్వరుడు ఎవరిని ధ్యానించును? స్వాత్మస్వరూపమును. అందువలన, ఆయన స్వాత్మారాముడనబడును. ఆనందస్వరూపుడగు దక్షిణామూర్తి వదనములో ఆనందము తప్ప మరియొకటి ఎట్లు కాన్పించును? కాన, ఆయన ముదితవదనుడు.

అట్టి దక్షిణామూర్తిని నేను స్తోత్రము చేయుచున్నాను అని శ్లోక తాత్పర్యము.

వటవిటపిసమీపే భూమిభాగే నిషణ్ణం
సకలమునిజనానాం జ్ఞానదాతారమారాత్ ।

త్రిభువనగురుమీశం దక్షిణామూర్తిదేవం
జననమరణదుఃఖచ్ఛేదదక్షం నమామి ॥ 2

వటవిటపిసమీపే - మర్రి చెట్టు వద్ద, భూమిభాగే - చదునైన నేలపై, నిషణ్ణమ్ - కూర్చుండి ఉన్నట్టియు, ఆరాత్ - దగ్గరలో, సకలమునిజనానామ్ - మహర్షిజనులందరికి, జ్ఞానదాతారమ్ - ఆత్మజ్ఞానము నొసగుచున్నట్టియు, త్రిభువనగురుమ్ - ముల్లోకములకు గురువైనట్టియు, ఈశమ్ - సర్వనియామకుడైనట్టియు, జననమరణదుఃఖచ్ఛేదదక్షమ్ - జనన మరణముల వలన కలిగే దుఃఖమును పోగొట్టుటకు సమర్థుడైన, దక్షిణామూర్తిదేవమ్ - దక్షిణామూర్తిదేవుని, నమామి - నమస్కరించుచున్నాను.

దక్షిణామూర్తి మర్రిచెట్టు క్రింద కూర్చుండి, జిజ్ఞాసతో తన చుట్టూ ఎదుట కూర్చుండియున్న మహర్షులకు ప్రసన్న దృక్ప్రసారముచేతనే జ్ఞానోదయము కలిగించుచుండెను. పరమశివుని అవతారమగు దక్షిణామూర్తిదేవుడు భూర్భువస్సువర్లోకములు మూడింటికి గురువు.

మారిపోతూ ఉండే పదార్థముల వికారములు ఆరు. జాయతే (పుట్టుట), అస్తి (మనుగడను సాగించుట), వర్ధతే (పెరుగుట), విపరిణమతే (పరిపక్వమగుట), అపక్షీయతే (క్షీణించుట) మరియు నశ్యతి (నశించుట). ప్రత్యాహార న్యాయమున ఆద్యంతములైన జననమరణములు ఆరింటికి ఉపలక్షకములు. జ్ఞానమును ప్రసాదించుట ద్వారా వీటిని నివారింప జేయ సమర్థుడు దక్షిణామూర్తియే. ఆయనకు నమస్కరించుచున్నాను అని శ్లోకమునకు భావము.

చిత్రం వటతరోర్మూలే వృద్ధాశ్శిష్యా గురుర్యువా ।
గురోస్తు మౌనం వ్యాఖ్యానం శిష్యాస్తు ఛ్ఛిన్నసంశయాః ॥ 3

చిత్రమ్ - ఆశ్చర్యము!, వటతరోః - మర్రి చెట్టుయొక్క, మూలే - మొదట్లో, శిష్యాః - శిష్యులు, వృద్ధాః - వృద్ధులు, గురుః - గురువు, యువా - యువకుడు, గురోః - గురువుయొక్క, వ్యాఖ్యానమ్ - వివరించుట, మౌనమ్ - మౌనము, శిష్యాః - శిష్యులు, ఛిన్నసంశయాః - నశింప జేయబడిన సందేహములు కలవారు.

మూడు లోకములలో ఇంత చిత్రమైన గురు శిష్య సందోహము కానరాదు. ఏలయన -- గురువగు దక్షిణామూర్తి యువకుడు. శిష్యులగు మహర్షులందరు ముదుసలులు. మౌనమే గురువుయొక్క వ్యాఖ్యానము. అనగా, గురువు ఏమియు వివరించి చెప్పుట లేదు. కాని, శిష్యులకు ఇతఃపూర్వము గల సందియములన్నియు పటాపంచలగుచున్నవి.

జ్ఞానవృద్ధత్వము ముఖ్యము. వయోవృద్ధత గౌణము. గుణాః పూజాస్థానం గుణిషు న చ లింగం న చ వయః (గుణవంతులకు ఆదరణ గుణములను బట్టియే గాని, పురుషుడా లేక స్త్రీయా అనే లింగమును బట్టి గాని, వయస్సును బట్టి గాని కాదు) అని భవభూతి వచనము.

నిధయే సర్వవిద్యానాం భిషజే భవరోగిణామ్ ।
గురవే సర్వలోకానాం దక్షిణామూర్తయే నమః ।। 4

సర్వవిద్యానామ్ - విద్యలన్నింటికీ, నిధయే - నిధియైనట్టియు, భవరోగిణామ్ - సంసార రోగగ్రస్తులకు, భిషజే - వైద్యుడగునట్టియు, సర్వలోకానామ్ - సమస్త లోకములకు, గురవే - గురువగు, దక్షిణామూర్తయే - దక్షిణామూర్తి కొరకు, నమః - నమస్కారము.

దక్షిణామూర్తి విద్యలన్నిటికీ నిధి. అందువలననే విద్యార్థులకు దక్షిణామూర్త్యుపాసనము విహితము. సంసారనివృత్తియే కైవల్యము. జ్ఞానము వలననే కైవల్యము లభ్యమగును. జ్ఞానాదేవ హి కైవల్యమ్. జ్ఞానదాత దక్షిణామూర్తి. కాన సంసారరోగ గ్రస్తులకు దక్షిణామూర్తి వైద్యుడు. మూడు లోకములకు గురువగు అట్టి దక్షిణామూర్తికి నమస్కారము అని శ్లోక తాత్పర్యము.

ఓం నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే ।
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః ।। 5

ప్రణవార్థాయ - ఓంకారముయొక్క అర్థమైనట్టియు, శుద్ధజ్ఞానైకమూర్తయే - శుద్ధమగు (జాడ్యము లేని) జ్ఞానమే స్వరూపముగా కలిగినట్టియు, నిర్మలాయ - దోషరహితుడగునట్టియు, ప్రశాంతాయ - ప్రసన్న రూపుడగు, దక్షిణామూర్తయే - దక్షిణామూర్తి కొరకు, నమః - నమస్కారము.

అ ఉ మ అనే మూడు అక్షరముల కలయిక ఓంకారము. బ్రహ్మ విష్ణు మహేశ్వరాత్మకమగు ఓంకారముచే ప్రతిపాద్యమగు పరబ్రహ్మమే దక్షిణామూర్తి. ఓమితి బ్రాహ్మణః ప్రవక్ష్యన్నాహ బ్రహ్మోపాప్నవానీతి, బ్రహ్మైవోపాప్నోతి (వైదికుడు వేదమును అధ్యయనము చేయుటకు ముందు, తాను పరబ్రహ్మను పొందగలననే ఆకాంక్షతో ఓంకారమునుచ్చరించును; ఆతడు నిశ్చయముగా పరబ్రహ్మను పొందును) అని ఉపనిషద్వచనము (తైత్తిరీయోపనిషత్తు, 1-8).

శుద్ధమనగా జాడ్యము (తమోగుణము) లేకుండుట. బ్రహ్మ చైతన్యస్వరూపము. చైతన్యమునందు జాడ్యము (అజ్ఞానము) ఉండదు. జ్ఞానమంతయు చైతన్యమునందే ప్రకాశించును. అట్టి శుద్ధచైతన్య స్వరూపమగు పరబ్రహ్మమే దక్షిణామూర్తి.

నిర్మలుడు, ప్రసన్నరూపుడు అగు దక్షిణామూర్తికి నమస్కారము.

స్తోత్రము

విశ్వం దర్పణదృశ్యమాననగరీతుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథా నిద్రయా।
యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మానమేవాద్వయం
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ।। 1

యః - ఎవడైతే, దర్పణదృశ్యమాననగరీతుల్యమ్ : దర్పణ - అద్దమునందు, దృశ్యమాన - కన్పట్టే, నగరీ - నగరముతో, తుల్యమ్ - సమానమైనట్టియు, నిజాంతర్గతమ్ : నిజ - తన (ఆత్మ) యందు, అంతర్గతమ్ - అంతర్భూతమైనట్టియు, మాయయా - మాయచే, బహిః ఉద్భూతమ్ ఇవ - ఆత్మకంటె వ్యతిరిక్తముగా ఉద్భవించినది వలె భాసించే, విశ్వమ్ - చరాచర ప్రపంచమును, ఆత్మని - ఆత్మయందు, పశ్యన్ - చూచువాడో, ప్రబోధసమయే - ఆత్మబోధ కలిగిన కాలమునందు, అద్వయమ్ - అద్వితీయమైన (రెండవది లేని), స్వాత్మానమ్ ఏవ - తానే అయి ఉన్న ఆత్మ స్వరూపమునే, సాక్షాత్-కురుతే - సాక్షాత్కరించుకొనునో, తస్మై - అటువంటి, గురుమూర్తయే - గురు స్వరూపుడైన, శ్రీ దక్షిణామూర్తయే - శోభా

RAGHAVA REDDY VIDEOS
విశ్వం దర్పణ
దృశ్యమాననగరీ
తుల్యం
నిజాంతర్గతం



పశ్యన్నాత్మని
మాయయా
బహిరివోద్భూతం
యథా నిద్రయా ।

య:స్సాక్షాత్
కురుతే ప్రబోధ
సమయే స్వాత్మాన
మేవాద్వయం

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

నిద్రించువాడు తన ఊహాత్మకమైన దృశ్యమునే కలలో చూచుచూ, మేల్కొన్న పిదప అదంతయూ నిజముకాదని, తనయందే ఉన్నదని తెలుసుకొనునట్లుగా ఏపరబ్రహ్మ తనయందే ఇమిడి ఉన్న ప్రపంచమును అద్దములో కనబడు దృశ్యము వలే తన మాయాశక్తిచే వెలుపల చూచుచూ జ్ఞానోదయమైన పిదప అదంతయూ తానే అని తెలుసుకొనునో అట్టి గురుమూర్తియైన దక్షిణామూర్తికి నమస్కారము.

బీజస్యాంత
రివాంకురో
జగదిదం
ప్రాజనిర్వికల్పం
పున:


మాయా కల్పిత
దేశకాలకలనా
వైచిత్ర్య
చిత్రీకృతం ।

మాయావీవ
విజృంభయ
త్యపి మహా
యోగీవ య:
స్వేచ్ఛయా

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

విత్తనములోని మొలకవలే సృష్టికి ముందు ప్రపంచమంతయూ జాతి - గుణ - క్రియల భేదము లేనిదిగా ఉండెను. పిదప సృష్టి సమయమున పరమాత్ముని మాయాశక్తిచే వివిధదేశములు - వివిధకాలములు ఏర్పడినవి. గారడివాని వలే ఈ ప్రపంచమును నిర్మించుచూ, మహాయోగివలే తనకిష్టమైనట్లు మార్చుచున్న గురుమూర్తియైన దక్షిణామూర్తికి నమస్కారము.

RAGHAVA REDDY VIDEOS
యస్యైవ
స్ఫురణం
సదాత్మక
మసత్
కల్పార్థగం భాసతే

RAGHAVA REDDY VIDEOS
సాక్షాత్
తత్త్వమసీతి
వేదవచసా
యో బోధ
యత్యా శ్రితాన్ ।

యత్సాక్షాత్
కరణాత్
భవేన్న
పునరావృత్తిర్
భవాంభోనిధౌ

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

సత్యస్వరూపుడైన ఏ పరమాత్మస్వరూపము ప్రాపంచిక వస్తువులందు కనబడుచున్నదో, ఏ పరమాత్మ "తత్వమసి" మొదలగు వేదవాక్యములచే తన భక్తులకు బోధించుచున్నాడో, ఏపరమాత్మ సాక్షాత్కారమువలన సంసారసాగరమునందు పునర్జన్మ కలుగదో అట్టి గురుమూర్తియైన దక్షిణామూర్తికి నమస్కారము.

నానాచ్ఛిద్ర
ఘటోదరస్థిత
మహాదీపప్రభా
భాస్వరం

జ్ఞానం యస్య తు
చక్షురాది
కరణద్వారా
బహి: స్పందతే ।

జానామీతి
తమేవ భాన్త
మనుభాత్ ఏతత్
సమస్తం జగత్

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

అనేకములైన చిల్లులుగల కుండయందలి దీపపుకాంతి బయటకు
ప్రసరించునట్లుగా ఏపరమాత్ముని జ్ఞానము, కన్నులు మొదలగు
ఇంద్రియముల ద్వారా బయటకు వెలువడుచున్నదో, ప్రకాశించుచున్న
ఏ పరమాత్ముని తెలుసుకొని ఈ ప్రపంచమంతయూ అనుసరించి
ప్రకాశించుచున్నదో అట్టి గురుమూర్తియైన
దక్షిణామూర్తికి నమస్కారము.

RAGHAVA REDDY VIDEOS

దేహం ప్రాణ
మపీంద్రియాణ్యాపి
చలాం
బుద్ధిం చ
శూన్యంవిధు:

స్త్రీబాలంధ
జడోపమాస్త్వహమితి
భ్రాంతా
భృశంవాదినః ।

RAGHAVA REDDY VIDEOS
మాయాశక్తి
విలాసకల్పిత
మహావ్యామోహ
సంహారిణే

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

స్త్రీలు - బాలురు - గ్రుడ్డివారు -మూర్ఖులతో సమానులైన ఇతర

మతముల వారు, శరీరము - ప్రాణములు - చంచలమైన బుద్ధి -

శూన్యము అను వాటిని ఆత్మగా భావించుచున్నారు.

మాయాశక్తిచే ఏర్పడు అజ్ఞానమును తొలగించు

గురుమూర్తియైన దక్షిణామూర్తికి నమస్కారము.

RAGHAVA REDDY VIDEOS

రాహుగ్రస్త
దివాకరేందు
సదృశో మాయా
సమాచ్ఛాదనాత్


సన్మాత్రః కరణోప
సంహరణతో
యోభూత్
సుషుప్తః పుమాన్ ।

ప్రాగస్వాప్నమితి
ప్రభోధసమయే
యః ప్రత్యభి
జ్ఞాయతే

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

రాహువుచే కబళించబడు సూర్యచంద్రులవలె ఏ పురుషుడు
మాయాశక్తి ఆవరించుటవలన సత్తామాత్రుడై ఇంద్రియములను
ఉపసంహరించుకొని అజ్ఞానమను గాఢనిద్రను పొందునో, మెలకువ
కలుగగా పూర్వము నిద్రపోయితినని తెలుసుకొనునో అట్టి
గురుమూర్తియైన దక్షిణామూర్తికి నమస్కారము.

RAGHAVA REDDY VIDEOS

బాల్యాదిష్వపి
జాగ్రదాదిషు
తథా సర్వాస్వ
వస్థాస్వపి

వ్యావృత్తా
స్వనువర్తమాన
మహమిత్యంత
స్ఫురంతం సదా ।

స్వాత్మానం
ప్రకటీకరోతి
భజతాం
యో ముద్రయా
భద్రయా

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

బాల్యము మొదలైనవి - మెలకువ మొదలైనవి అగు అన్ని దశలు
వచ్చి పోవుచుండగా వాటి ననుసరించి ‘ నేను ’ అని ఎల్లప్పుడు లోపల
ప్రకాశించుచున్న ఆత్మస్వరూపమును మంగళకరమైన జ్ఞానముద్రచే
తన భక్తులకు బోధించు గురుమూర్తియైన
దక్షిణామూర్తికి నమస్కారము.

RAGHAVA REDDY VIDEOS

విశ్వం పశ్యతి
కార్యకారణతయా
సస్వామి
సంబంధత:

శిష్యాచార్యతయా
తథైవ పితృ
పుత్రాద్యాత్మనా
భేదతః ।

స్వప్నే జాగ్రతి
వా య ఏష
పురుషో మాయా
పరిభ్రామిత:

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

కలయందు - మెలకువయందు మాయాశక్తిచే భ్రాంతినిపొంది

విశ్వరూపుడైన తననే కార్యము - కారణముగాను, సేవకుడు -

యజమానిగాను, శిష్యుడు - గురువుగాను, తండ్రి - పుత్రుడుగాను

ఇంకా అనేక బేధములతో చూచుచున్న గురుమూర్తియైన

దక్షిణామూర్తికి నమస్కారము.

భూరంభాంస్యనలో
నిలోంబర
మహర్నాథో
హిమాంశు పుమాన్

ఇత్యాభాతి చరా
చరాత్మకమిదం
యస్యైవ
మూర్త్యష్టకమ్ ।

నాన్యత్కించన

విద్యతే

విమృశతాం

యస్మాత్

పరస్మాద్విభో:

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

భూమి - జలము - అగ్ని - వాయువు - ఆకాశము -

సూర్యుడు - చంద్రుడు - పురుషుడు అని ఎనిమిది

రూపాలుగా ఈ చరాచరప్రపంచమంతయూ నిండి

వెలుగొందుచున్నవాడు, సర్వవ్యాపియైన తనకంటే

ఇతరమైనదేదీ లేదని, విమర్శకులకు తెలియబరచువాడు అగు

గురుమూర్తియైన దక్షిణామూర్తికి నమస్కారము.

సర్వాత్మత్వమితి
స్ఫుటీకృతమిదం
యస్మాదముష్మింస్తవే

తేనాస్య శ్రవణాత్
తదర్ధమననాత్
ద్ధ్యానాచ్చ
సంకీర్తనాత్ ।


RAGHAVA REDDY VIDEOS
సర్వాత్మత్వ
మహావిభూతి
సహితం
స్యాదీశ్వరత్వం
స్వత:

సిద్ధ్యేత్తత్పునరష్టధా
పరిణతం
చైశ్వర్య
మవ్యాహతమ్

ఈ దక్షిణామూర్తి స్తోత్రమునందు అంతటా వ్యాపించిన
ఆత్మ ఒక్కటే అని నిరూపించబడినది. ఈ స్తోత్రమును
వినుటవలన - అర్థము తెలుసుకొనుట వలన -
ధ్యానించుటవలన - చదువుటవలన - పరమాత్మ
సాక్షాత్కారము కలుగును. అష్టైశ్వర్యములు లభించును.

యుతుడగు దక్షిణామూర్తి కొరకు, ఇదమ్ - ఇదియే, నమః - నమస్కార ము.

శ్రీ ఆచార్యులు దృశ్యమగు జగత్తునకు, జ్ఞేయమగు (తెలియదగిన) ఆత్మకు గల సంబంధమును ఈ శ్లోకమునందు వివరించినారు.

ఘటపటాదులయందు గల ఘటత్వపటత్వాది బుద్ధులు వ్యావృత్తము లు, వ్యభిచారులు (తొలగిపోయేవి) గనుక కల్పితములు. సద్రూప బుద్ధి (ఉన్నది అనే భావన) ఘటపటాది సమస్త ప్రపంచమునందు అనువృ త్తము, అవ్యభిచారి (తొలగి పోనిది); అందువలననే, యథార్థము. సద్రూప మగు ఆత్మయందు అసద్రూపమగు జగత్తు అధ్యస్తము (ఒకదానిని మరి యొకటి యని భ్రమపడుట). ఈ విషయము అద్వైత సిద్ధాంతమునకు పునాది. శ్రీ శంకరులు దీనినే ఈ శ్లోకమునందు ప్రతిపాదించినారు.

స్వచ్ఛమగు దర్పణమునందు సౌధములు, ఉపవనములు మొదలగు వాటితో కూడియున్న నగరము భాసించును. అద్దమునందు భాసించే ఆ వస్తుగర్భమగు నగరికి సత్యత్వము లేదు. స్వప్నప్రపంచము సాక్షియగు ఆత్మయందే లీనమై యున్నది. కాని, అది ఆత్మవ్యతిరిక్తముగా కన్పట్టును. అదే విధంబున, అజ్ఞానముయొక్క ప్రభావము వలన ఈ జగత్తంతయు ఆత్మయందు అధ్యస్తము. అనగా సర్వవ్యాపకము, నిస్సంగము, నిర్వికార ము, నిరంజనము, శుద్ధము, సద్రూపమునగు ఆత్మకంటె వ్యతిరిక్తముగా జగత్తు లేదు అని భావము.

అందువలననే, సాధకునకు ఆత్మజ్ఞానము కలిగిన సమయమునందు సాక్షాత్కరించే వస్తువెయ్యది? అద్వితీయమగు ఆత్మయే (తానే). స ఏకః (తైత్తిరీయోపనిషత్, 3-10) ఇత్యాది శ్రుతులచేతను, నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః (కనబడి పోయేదానికి ఉనికి లేదు; ఉన్నది లేకుండా పోదు - శ్రీమద్భగవద్గీతా, 2-16) ఇత్యాది స్మృతుల వలనను ప్రతిపాద్య మగు బ్రహ్మ సత్యత్వము, జగన్మిథ్యాత్వములు ఈ శ్లోకమునందు దర్పణ దృశ్యమాన నగరి, స్వప్నప్రపంచము అనే దృష్టాంతముల ద్వారా ప్రతిపా దించ బడినవి. ఇట్టి ఆత్మజ్ఞానము కలవాడే గురువు లేక ఆచార్యుడనబడు ను. ఆచార్యవాన్ పురుషో వేద (ఆచార్యుడు గల వ్యక్తి మాత్రమే తెలుసు కొనును) అని ఛాందోగ్యము (6-14-2). ఆత్మజ్ఞానమును మహర్షులకు,

తద్ద్వారా లోకమునకు ఉపదేశించిన దక్షిణామూర్త్యవతారమునకు గురు మూర్తి అనే విశేషణము ఈ కారణము వలననే శంకరాచార్యులచే వాడబ డినది.

బీజస్యాంతరివాంకురో జగదిదం ప్రాఙ్నిర్వికల్పం పునః
మాయాకల్పితదేశకాలకలనావైచిత్ర్యచిత్రీకృతమ్ ।
మాయావీవ విజృంభయత్యపి మహాయోగీవ యస్స్వేచ్ఛయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ॥ 2

ఇదమ్ - ఈ (కన్పట్టుచున్న), జగత్ - జగత్తు, ప్రాక్ - సృష్టికి పూర్వ ము, బీజస్య - విత్తనముయొక్క, అంతః - లోపలనున్న, అంకురః ఇవ - అంకురము వలె, నిర్వికల్పమ్ - ఎట్టి భేదము లేకుండగ నుండెను, పునః - సృష్టిసమయమునందు, మాయాకల్పితదేశకాలకలనావైచిత్ర్యచిత్రీకృతమ్ : మాయా - మాయచే, కల్పిత - కల్పించబడిన, దేశ - దేశము, కాల - కాలముల వలన కలిగిన, వైచిత్ర్య - భేదముల వలన, చిత్రీకృతమ్ - చిత్ర ముగ (భేదము కలదిగ) చేయబడినది, యః - ఏ పరమాత్మ, స్వేచ్ఛయా - తన సంకల్పముచే, మాయావీ ఇవ - ఐంద్రజాలికుడు వలె, మహాయోగీ ఇవ - గొప్ప యోగి వలె, విజృంభయతి - (ఈ ప్రపంచమును) విజృం భింప (విస్తరింప) జేయుచున్నాడో, తస్మై శ్రీ --- మూర్తయే.

జగత్కారణమేది? వైశేషికులు, తార్కికులు పరమాణువులు జగత్కార ణమందురు. సాంఖ్యులు ప్రధానమునకు జగత్కారణత్వమొప్పెదరు. ఇట్లే శైవులు, శూన్యవాదులు మొదలగువారు జగత్కారణమును వేర్వేరు విధం బుల ప్రతిపాదించిరి. శంకర భగవత్పాదులు వీరి వాదములన్నింటినీ శ్రుతి స్మృతి ప్రమాణసహితముగా త్రోసిపుచ్చి, ఆత్మ (బ్రహ్మ) యే జగత్కారణ మని ప్రస్థానత్రయాది భాష్యములలో నిరూపించిరి. ఈ విషయమునే శంక రులీ శ్లోకమున సోదాహరణముగా ప్రతిపాదించుచున్నారు.

బీజములో అంకురమున్నది. వృక్షోత్పత్తికి పూర్వము శాఖలు, పత్రము లు, పుష్పములు, ఫలములు, పల్లవములు మొదలగు భేదములేమియు అంకురమునందు లేవు. అనగా, అంకురము బీజములో నిర్వికల్పముగ నున్నది. వృక్షోత్పత్త్యనంతరము శాఖాది భేదమంతయు విజృంభించినది.

అటులనే, సృష్టికి పూర్వము జగత్తు ఆత్మయందు నిర్వికల్పముగ నిహితమై యున్నది. అపుడు జగత్తునకు నామరూపాది భేదమేమియు లేదు. అనగా, సృష్టికి పూర్వము ఆత్మ మాత్రమే గలదు. ఈ విషయమునే, ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ (ఐతరేయోపనిషత్, 2-1-1), సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ (ఛాందోగ్యోపనిషత్, 6-2-1) ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. పరమాత్మ మాయా ప్రభావముచే ఈ జగత్తును సృష్టించెను. దేశకాలభేదము, జగత్తులో తద్ద్వారా నామరూపాది భేదములు మాయచే కల్పించబడినవి.

కులాలుడు చేయు ఘటసృష్టికి చక్రాది సాధనములు అవసరమని లోక ప్రసిద్ధము. పరమాత్మ ఏ సాధనములతో జగత్తును సృష్టించినాడు? అను ప్రశ్నకు సమాధానమే, స్వేచ్ఛయా అనే పదము. సిద్ధసంకల్పుడగు పరమాత్మ స్వసంకల్పమాత్రము చేతనే జగత్తును సృష్టించును. సిద్ధార్థస్సిద్ధ సంకల్పస్సిద్ధిదస్సిద్ధిసాధనః, అని విష్ణుసహస్రనామము. శంకరులు దీనికి రెండు దృష్టాంతముల నిచ్చుచున్నారు. ఐంద్రజాలికుడు ఎట్టి సాధనములు అక్కర లేకుండగనే చిత్రమైన వస్తువులను సృజించును. విశ్వామిత్రాది మహాయోగులు ఎట్టి వస్తుసంచయము లేకుండగనే యోగప్రభావముచే త్రిశంకు స్వర్గాదులను సృజించలేదా?

యస్యైవ స్ఫురణం సదాత్మకమసత్కల్పార్థకం భాసతే
సాక్షాత్తత్త్వమసీతి వేదవచసా యో బోధయత్యాశ్రితాన్ ।
యత్సాక్షాత్కరణాద్భవేన్న పునరావృత్తిర్భవాంభోనిధౌ
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ।। 3

యస్య - ఏ పరమాత్మయొక్క, సద్-ఆత్మకమ్ - సద్రూపమైన (ఉనికియే రూపముగా గల), స్ఫురణమ్ ఏవ - స్వయంప్రకాశ చైతన్యమే, అసత్-కల్ప-అర్థకమ్ - అసద్రూపములైన (స్వతంత్రమగు ఉనికి లేని) ఘటపటాదులుగా, భాసతే - భాసించుచున్నదో, యః - ఏ పరమేశ్వరుడు, సాక్షాత్ - సాక్షాత్తుగా, తత్ త్వం అసి ఇతి - అది (పరమసత్యము) నీవే అయి ఉన్నావు అనే, వేదవచసా - వేదవాక్కుతో, ఆశ్రితాన్ - భక్తుల నుద్దేశించి, (సాక్షాత్ - అపరోక్షముగా), బోధయతి - బోధించుచున్నాడో, యత్ -సాక్షాత్కరణాత్ - యత్ - ఏ ఆత్మతత్త్వముయొక్క, సాక్షాత్కరణాత్ -

సాక్షాత్కారము వలన, భవ-అంభోనిధౌ - సంసారమనే సముద్రమునందు, పునర్-ఆవృత్తిః - మరల ప్రవేశించుట (తిరిగి జన్మించుట), న భవేత్ - కలుగదో, తస్మై శ్రీ --- నమః.

జగత్తు కనబడేదే గాని, వాస్తవముగా ఉన్నది కాదు. జగత్తు ప్రకాశింపజేయబడేదే గాని, స్వయముగా ప్రకాశించేది కాదు. సద్రూపము, చైతన్యఘనము అగు ఆత్మయందు జగత్తు, రజ్జువునందు సర్పము వలె అధ్యస్తము. అనగా, సద్రూపము చైతన్యఘనము అగు ఆత్మయే జగత్తువలె భాసించుచున్నది. కాన జగత్తు, దానిలోని నానాత్వము కల్పితములు. ఈ విషయమునే నేహ నానాస్తి కించన అనే బృహదారణ్యకశ్రుతి వివరించినది. ఈ విషయమునే ఈ శ్లోకముయొక్క మొదటి పాదము ప్రతిపాదించినది.

జగత్తు సత్యము, దేహాదికమే ఆత్మ అనే అజ్ఞానము వలన జీవునకు సంసారము కలుగుచున్నది. పరమేశ్వరుడు గురురూపమున తన భక్తులకు తత్త్వమసీత్యాది వేదాంతవాక్యములను బోధించి, అజ్ఞానమును తొలగించి, అపరోక్షానుభూతిని కల్గించును. ఇట్టి గురూపదేశము బహుదుర్లభము. కఠోపనిషత్తు ఇట్లు చెప్పుచున్నది -- శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః; ఆశ్చర్యో వక్తా కుశలోకస్య లబ్ధా (ఆత్మను గురించి వినుట కూడ చాలమందికి దుర్లభమే; ఆత్మను గురించి వివరించే వ్యక్తి అద్భుతమే; ఆత్మస్వరూపమునరయువాడు కూడ అద్భుతమే; 1-2-7).

పురాతన సుకృత ప్రభావముచే సాధకుడు అట్టి గురూపదేశమును పొందిననాడు, ఆతని అజ్ఞానము నశించును. అజ్ఞాన జనితమగు సంసారము కూడ అజ్ఞానముతో పాటే నశించును. జనన మరణ రూపమగు సంసారచక్రభ్రమణము తొలగును. అట్టి జ్ఞానమును పొందిన వానిని నిగమవాక్కులు ఇట్లు స్తుతించుచున్నవి :

తరతి శోకమాత్మవిత్ (ఆత్మను తెలుసుకున్నవాడు దుఃఖమును తరించివేయును; ఛాందోగ్యోపనిషత్తు, 7-1-3).

బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి (బ్రహ్మను తెలుసుకున్నవాడు బ్రహ్మయే యగును; ముండకోపనిషత్తు, 3-2-9).

న స పునరావర్తతే (ఆతడు, అనగా ఆత్మజ్ఞాని మరల జన్మించడు; కాలాగ్ని ఉపనిషత్తు).

ఘటపటాదులు కూడ ఇంద్రియ గ్రాహ్యాము లగుచున్నవి. కాన, వాటికి కూడ సత్త్వము (ఉనికి), స్వప్రకాశము ఏల లేవు? అను ప్రశ్నకు ఆచార్యులు ఈ క్రింది శ్లోకములో సమాధానము చెప్పుచున్నారు -----

నానాచ్ఛిద్రఘటోదరస్థితమహాదీపప్రభాభాస్వరం
జ్ఞానం యస్య తు చక్షురాదికరణద్వారా బహిస్స్పందతే ।
జానామీతి తమేవ భాంతమను భాత్యేతత్సమస్తం జగత్
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ॥ 4

యస్య - ఏ పరమాత్మయొక్క, జ్ఞానం తు - చైతన్యమే, నానాచ్ఛిద్రఘట-ఉదరస్థితమహాదీపప్రభాభాస్వరమ్ - అనేకరంధ్రములు గల కుండయందలి దీపముయొక్క కాంతులు అన్ని రంధ్రములనుండి ప్రసరించు విధముగా, చక్షుర్-ఆదికరణద్వారా - కన్నులు మొదలగు జ్ఞానేంద్రియముల ద్వారా, బహిః - బయటకు, స్పందతే - ప్రసరించుచున్నదో, జానామి - నేను తెలుసుకొనుచున్నాను, ఇతి - అని, తమ్ ఏవ - ఆ పరమాత్మనే, అను - అనుసరించి, ఏతత్ - ఈ, సమస్తమ్ - సకలమగు, జగత్ - జగత్తు, భాతి - ప్రకాశించుచున్నదో, తస్మై -- శ్రీదక్షిణామూర్తయే.

అనేకరంధ్రములు గల ఘటములో నుంచబడిన దీపముయొక్క కాంతులు ఆ రంధ్రములోనుండి బయటకు వ్యాపించి సమీపమునందున్న వస్తువులను ప్రకాశింప జేయును. అటులనే, అయిదు జ్ఞానేంద్రియములతో కూడియున్న దేహము అనే ఉపాధియందు అంతర్నిహితమై చైతన్యరూపము, స్వప్రకాశరూపమునగు పరమాత్మ గలడు. ఆ పరమాత్మయొక్క స్వప్రకాశ చైతన్యమే ఇంద్రియములనే బహిర్ద్వారముల ద్వారా ప్రసరించి, ఘటపటాది వస్తుజాలమునకు ప్రకాశమునిచ్చుచున్నవి. కాన, జగత్తుయొక్క ప్రకాశము స్వప్రకాశము కాదు. ఆత్మప్రకాశమునను సరించియే జగత్తు ప్రకాశించుచున్నది. ఆత్మ చైతన్యమునను సరించియే జగత్తు చేతనమగుచున్నది. కన్ను మొదలగు ఇంద్రియములు కూడ అంతఃకరణ విశిష్ట చైతన్యరూపుడగు జీవునితో సంబంధమున్నంత వరకు మాత్రమే విషయ

గ్రహణ సమర్థములగును. ఈ విషయమునకాధారభూతమగు కొన్ని ప్రమాణవాక్యములు ---

తమేవ భాంతమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి (ఆ ఆత్మ చైతన్యము ప్రకాశించుచుండగా, దానిననుసరించి దాని ప్రకాశము చేతనే ఈ సర్వము ప్రకాశించుచున్నది) -- ముండకోపనిషత్తు, 2-2-11.

ఆత్మనస్సచ్చిదంశశ్చ బుద్ధేర్వృత్తిరితి ద్వయమ్ । సంయోజ్య చావివేకేన జానామీతి ప్రవర్తతే ॥ (ఆత్మయొక్క సత్ - చిత్ స్వరూపమునకు బుద్ధివృత్తిని జతగూర్చి, వాటి మధ్యనుండే తేడాను తెలియక మానవుడు బుద్ధితో తాదాత్మ్యమును చెంది నేను తెలియువాడను అని భావించుచున్నాడు) -- ఆత్మబోధ, 24.

దేహం ప్రాణమపీంద్రియాణ్యపి చలాం బుద్ధిం చ శూన్యం
విదుః, స్త్రీబాలాంధజడోపమాస్త్వహమితి భ్రాంతా భృశం
వాదినః । మాయాశక్తివిలాసకల్పితమహావ్యామోహసంహారిణే
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ॥ 5

భ్రాంతాః - (ఆత్మతత్త్వము విషయములో) భ్రాంతి పడినవారు, దేహమ్ - దేహమును, ప్రాణమ్ అపి - ప్రాణమును, ఇంద్రియాణి అపి - ఇంద్రియములను, చలాం బుద్ధిమ్ - క్షణికమగు విజ్ఞానమును, శూన్యం చ - శూన్యమును కూడ, అహమ్ - నేను (ఆత్మ), ఇతి - అని, విదుః - తలపోయుచున్నారు, భృశమ్ - గట్టిగా, వాదినః - వాదించువారు, స్త్రీబాల-అంధజడ-ఉపమాః - స్త్రీలు (దేహాభిమానము గలవారు), బాలురు (ప్రాణాభిమానులు), గ్రుడ్డివారు (ఇంద్రియాభిమానులు), మందబుద్ధుల (క్షణిక విజ్ఞానవాదులు) తో పోలిక గలవారు; మాయాశక్తివిలాసకల్పితమహావ్యామోహసంహారిణే - మాయాశక్తి - మాయాశక్తియొక్క, విలాస - లీలచే, కల్పిత - కల్పించబడిన, మహా - గొప్ప, వ్యామోహ - అజ్ఞానాంధకారమును, సంహారిణే - పోగొట్టే, తస్మై --- శ్రీదక్షిణామూర్తయే.

ఆత్మ యనగా నేమి? దేహమే ఆత్మయని చార్వాకుల వాదము. ప్రాణమే ఆత్మయని బౌద్ధులలో ఒక తెగవారు వాదింతురు. ఇంద్రియములే ఆత్మయని మరికొందరి భావన. క్షణికమగు విజ్ఞానమే ఆత్మ యని బౌద్ధ

లలో మరియొక తెగవారు భావింతురు. శూన్యమే ఆత్మయని శూన్యవాదు లగు బౌద్ధులు అందురు.

మొదటి పాదములోని చకారముచే ఇతరవాదములు కూడ గ్రహించబడును. అవి యేవన -- నైయాయికులు, వైశేషికులు, సాంఖ్యులు మొదలగువారు ఆత్మలు అనేకమనియు, ఆత్మ పరిచ్ఛిన్నమనియు వాదించెదరు.

వీరందరు భ్రాంతులు: అనగా, వస్తుయాథార్థ్యమును సరిగా గ్రహించ లేక పోయినవారు. తత్త్వమన్యథా ప్రతిపద్యమానా భ్రాంతాః. ఈ శ్లోకములో స్త్రీ అనే పదము నిర్దేశించేది స్త్రీజాతిని కాదు; దేహాభిమానులను. అటులనే, పిల్లలు అనగా ప్రాణమే ఆత్మ అనే అభిమానము గలవారు. ఇంద్రియాభిమానులు గ్రుడ్డివారుగను, క్షణికవిజ్ఞానమే ఆత్మ అనేవారు జడులుగను నిర్దేశించ బడినారు.

ఈ వాదులందరు ప్రజ్ఞాశాలురే గదా! వారేల ఆత్మస్వరూపమును తెలియలేక పోయిరి? అను శంకకు సమాధానమే శ్లోకములోని మూడవ పాదము. ఆత్మజ్ఞానము కలుగుటకు కావలసినది కేవలధీశక్తి కాదు. పరమేశ్వరానుగ్రహము కావలెను. ఏలయన, మాయా ప్రభావముచే కల్పితమైన అజ్ఞానము తొలగిన గాని వస్తుయాథార్థ్యము గోచరించదు. పరమేశ్వరానుగ్రహము లేక మాయ తొలగదు.

మాయాకల్పితమైన అజ్ఞానమును పోగొట్టే ఈశ్వరునకు, దక్షిణామూర్తి రూపునకు నమస్కారములు, అని శ్లోక భావము.

నిద్రయందేమియు గోచరించుట లేదు. కనుక శూన్యమే ఆత్మయను శూన్యవాదుల మతమును శంకరులీ క్రింది శ్లోకములో నిరాకరించుచున్నారు --

రాహుగ్రస్తదివాకరేందుసదృశో మాయాసమాచ్ఛాదనాత్
సన్మాత్రః కరణోపసంహరణతో యోఽభూత్సుషుప్తః పుమాన్ ।
ప్రాగస్వాప్సమితి ప్రబోధసమయే యః ప్రత్యభిజ్ఞాయతే
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ॥ 6

మాయాసమాచ్ఛాదనాత్ - మాయ కప్పివేయుట వలన, రాహుగ్రస్తదివాకర-ఇందుసదృశః - గ్రహణ సమయమునందు రాహువుచే కప్పివేయబడిన సూర్యుడు లేక చంద్రుని పోలియున్న, యః - ఏ, పుమాన్ - పూర్ణ-ఆత్మస్వరూపుడు, సుషుప్తః - నిద్రించినవాడై, కరణ-ఉపసంహరణతః - ఇంద్రియవ్యాపారముల ఉపసంహరింపబడుట వలన, సత్-మాత్రః - సత్తా (ఉనికి) మాత్రస్వరూపముచే గోచరించువాడై, అభూత్ - ఆయెనో, యః - ఏ వ్యక్తి, ప్రబోధసమయే - నిద్ర లేచిన సమయమునందు, ప్రాక్ - ఇంతకు ముందు, అస్వాప్సమ్ - నిద్రించితిని, ఇతి - అని, ప్రత్యభిజ్ఞాయతే - ప్రత్యభిజ్ఞను పొందుచున్నాడో, తస్మై --- శ్రీదక్షిణామూర్తయే.

దేహమునందు పరమాత్మ యున్నాడు. కాని, నిద్రాసమయమునందు గోచరించుట లేదు. పూర్ణ గ్రహణ కాలమున గూడ జగత్తంతయు అంధకారమగును. అపుడు సూర్యుడు, లేక చంద్రుడు లేడు అనుట అవివేకము. సూర్యుడు, లేక చంద్రుడు రాహువు (నీడ) చే ఆచ్ఛాదితుడై యున్నాడు. అటులనే, నిద్రాసమయమునందు కూడ అజ్ఞానముచే ఆచ్ఛాదితుడై సత్తామాత్రస్వరూపుడై యున్నాడు. కాని, గోచరించుట లేదు.

నిద్రయందు ఆత్మ ఉన్నది అనుటకు ప్రత్యభిజ్ఞ తార్కాణముగ నీయబడినది. వ్యక్తి నిద్ర లేచిన తరువాత, నేను సుఖముగ నిద్రించితిని, అనును. ఈ తీరున నిద్రాసుఖమును గ్రహించే చైతన్యము నిద్రాసమయమునందు కూడ ఉన్నది. కనుకనే, ఇట్టి ప్రత్యభిజ్ఞ కలుగుచున్నది.

ఇంద్రియవ్యాపారములు ఉపసంహరించబడి నిద్రావస్థను చెందినపుడు వ్యక్తి జగత్తు లేని స్థితిని అనుభవించుచున్నాడు. ఈ అనుభవమే నిద్ర లేచిన తరువాత ప్రత్యభిజ్ఞకు మూలము.

సురేశ్వరాచార్యులు ప్రత్యభిజ్ఞను ఇట్లు నిర్వచించిరి :

భాతస్య కస్యచిత్పూర్వం భాసమానస్య సాంప్రతమ్ ।
సోఽయమిత్యనుసంధానం ప్రత్యభిజ్ఞానముచ్యతే ॥

ఒకడు ఇదివరలో ఒక వస్తువును చూచెను; లేదా, ఒక అనుభవమును పొందెను. తిరిగి అదే వస్తువును వర్తమానమునందు చూచును. లేదా, అదే

అనుభవమును పొందును. అపుడాతనికి, అదియే ఇది, అనే జ్ఞానము వెంటనే కలుగును. ఇదియే ప్రత్యభిజ్ఞ.

బాల్యాదిష్వపి జాగ్రదాదిషు తథా సర్వాస్వవస్థాస్వపి
వ్యావృత్తాస్వనువర్తమానమహమిత్యంతస్స్ఫురంతం సదా ।
స్వాత్మానం ప్రకటీకరోతి భజతాం యో భద్రయా ముద్రయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ॥ 7

బాల్య-ఆదిషు - బాల్యము, కౌమారము, యౌవనము, వార్ధక్యములు; జాగ్రద్-ఆదిషు అపి - జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి మొదలగు అవస్థలు కూడ; తథా - అదే విధముగా, సర్వాసు - సకలములైన, అవస్థాసు అపి - చూచుట, స్పృశించుట మొదలగు అనుభవములు కూడ; వ్యావృత్తాసు - మారుచుండగా, అనువర్తమానమ్ - మార్పు లేకుండగా అన్నింటియందు సాక్షిగా ఉన్నట్టియు, సదా - అన్ని అవస్థలయందు, అహమ్ ఇతి - నేను అని, అంతః - లోపల, స్ఫురంతమ్ - ప్రకాశించుచున్న, స్వ-ఆత్మానమ్ - అట్టి తన స్వరూపమగు ఆత్మను, భజతామ్ - భక్తులకు, యః - ఏ దక్షిణా మూర్తి, భద్రయా - మంగళకరమగు (అందమైన), ముద్రయా - జ్ఞానముద్ర తో, ప్రకటీకరోతి - ప్రకటించుచున్నాడో, తస్మై --- మూర్తయే.

నేను బాల్యములో అట్లు చేసితిని; కౌమారములో అట్లు వర్తించితిని; ఇపుడు వార్ధక్యములో ఇట్లు వర్తించుచున్నాను, అనే అనుభవము సర్వజన సాధారణము. దేహమునకు బాల్యము మొదలగు అవస్థలు మారినవి. కాని, నేను మారలేదు. కాన, బాల్యాదులు మాలయందలి పుష్పములవలె వ్యావృత్తములు. కాని, నేను అనునది మాలయందలి దారము వలె అను వృత్తము; అందుచే నిత్యము. ఇటులనే, జాగ్రత్స్వప్నసుషుప్తులయందు ఉన్న నేను ఒక్కటియే. ఇన్ని మాటలేల? దేహావస్థలలో ఎన్ని మార్పులు వచ్చిననూ మారనిది, అన్ని అవస్థలయందు సాక్షి రూపముగ ప్రకాశించు నది అగు ఆత్మస్వరూపము నిత్యము.

అయినచో, ఈ ఆత్మతత్త్వమును చార్వాకాదులు ఏల గ్రహించలేకపో యిరి? ఈ ప్రశ్నకు సమాధానము మూడవ పాదము. ప్రత్యభిజ్ఞ సర్వానుభ వసిద్ధమైనను, ఆత్మజ్ఞానము పరమేశ్వరానుగ్రహము కలవారికే కలుగును. ఆత్మజ్ఞానము అంతఃకరణసంశుద్ధి వలన కలుగును. అంతఃకరణసంశుద్ధి

వేదోక్తకర్మాచరణము వలన కలుగును. కాన, భజతామ్ అనగా భక్తులకు, అనగా వేదోక్తకర్మానుష్ఠాతలకు అంతఃకరణసంశుద్ధిని, తద్ద్వారా మోక్ష మును నేను ప్రసాదించెదను అని శ్రీదక్షిణామూర్తి చిన్ముద్ర ద్వారా ప్రకటిం చుచున్నాడు.

విశ్వం పశ్యతి కార్యకారణతయా స్వస్వామిసంబంధతః
శిష్యాచార్యతయా తథైవ పితృపుత్రాద్యాత్మనా భేదతః ।
స్వప్నే జాగ్రతి వా య ఏష పురుషో మాయాపరిభ్రామితః
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ॥ 8

యః - ఏ, మాయాపరిభ్రామితః - మాయచే పరిభ్రమింప జేయబడిన, ఏషః - ఈ, పురుషః - జీవుడు, భేదతః - భేదబుద్ధి వలన, స్వప్నే - స్వప్న మునందు గాని, జాగ్రతి వా - జాగ్రదవస్థయందు గాని, విశ్వమ్ - జగత్తు ను, కార్యకారణతయా - కార్యకారణసంబంధముచే, స్వస్వామిసంబంధతః - పదార్థములు, హక్కుదారు అనే సంబంధముచే; శిష్య-ఆచార్యతయా - శిష్యుడు, గురువు అనే సంబంధముచే; తథా ఏవ - అదే విధముగా, పితృ పుత్ర-ఆది-ఆత్మనా - తండ్రి, కొడుకు మొదలగు సంబంధముల రూపము గా; పశ్యతి - చూచుచున్నాడో, తస్మై --- శ్రీదక్షిణామూర్తయే.

ఆత్మకంటె వ్యతిరిక్తమైనదేదియు లేదు. కాని, మాయా ప్రభావముచే జీవుడు విశ్వమును భేదబుద్ధితో గ్రహించుచున్నాడు. కుండ కార్యము, మట్టి కారణము ఇత్యాది కార్యకారణభేదము, సేవకులు ప్రభువు అనే భేద ము, శిష్యుడు గురువు అనే భేదము, తండ్రి కొడుకు అనే భేదము -- ఈ భేదములన్నియు కల్పితములు. ఉన్నదొక్క ఆత్మయే. ఆ ఆత్మ దక్షిణా మూర్తి స్వరూపమున నున్నది.

లోకమునందలి భేదమూలకములైన ఈ వ్యవహారములన్నియు బ్రహ్మ సాక్షాత్కారపర్యంతము మాత్రమే ఉండును. ఈ విషయమునే, నేహ నానాస్తి కించన అనే బృహదారణ్యక శ్రుతి బోధించుచున్నది.

భూరంభాంస్యనలోఽనిలోఽంబరమహర్నాథో
హిమాంశుః పుమాన్,
ఇత్యాభాతి చరాచరాత్మకమిదం యస్యైవ మూర్త్యష్టకమ్ ।

నాన్యత్కించన విద్యతే విమృశతాం యస్మాత్పరస్మాద్విభోః
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ।। 9

భూః - భూమి, అంభాంసి - జలములు, అనలః - అగ్ని, అనిలః - వాయువు, అంబరమ్ - ఆకాశము, అహర్-నాథః - సూర్యుడు, హిమ-అంశుః - చంద్రుడు, పుమాన్ - సోమయాజి (లేక జీవుడు), ఇతి - అనే, యస్య - ఏ పరమాత్మయొక్క, మూర్తి-అష్టకమ్ - ఎనిమిది మూర్తుల రూపము అగు, చర-అచర-ఆత్మకమ్ - స్థావర జంగమాత్మకమైన, ఇదమ్ - ఈ విశ్వము, ఆభాతి - ప్రకాశించుచున్నదో, విమృశతామ్ - ఆత్మజ్ఞానుల కు, యస్మాత్ - ఏ, విభోః - సర్వవ్యాపకమగు, పరస్మాత్ - పరబ్రహ్మకం టె, అన్యత్ - మరియొకటి, కించన - ఏదియు, న విద్యతే - లేదో, తస్మై --- శ్రీదక్షిణామూర్తయే.

నిర్గుణోపాసనము ఉత్తమాధికారులగు జ్ఞానులకు సాధ్యము. మందాధికారులకు సగుణోపాసనము క్రమముక్తికి ప్రథమసోపానము. కాని, శ్రీశంకరులు మందాధికారులనుద్దేశించి, అష్టమూర్త్యుపాసనను విధించు చున్నారు. శివుడు మనకు కానరాకుండా ఎక్కడనో ఉన్నాడనుట భ్రాంతి. శివుడు అష్టమూర్తి. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము అనే పంచ భూతములు, సూర్యచంద్రులు, సోమయాజి (జీవుడు) అనునవి శివుని ఎని మిది రూపములు. స్థావర జంగమాత్మకమైన ఈ జగత్తంతయు ఈ ఎని మిది మూర్తులతో నిండియున్నది. సర్వవ్యాపియగు ఆ పరమశివునికంటె వేరుగా ఏదీ లేదు.

ఈ విషయమును శ్రుతి (మహానారాయణోపనిషత్, 24) ఇట్లు చెప్పు చున్నది --

విశ్వం భూతం భువనం చిత్రం జాతం జాయమానం చ యత్ ।
సర్వో హ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు ॥

అనగా, భౌతిక ప్రపంచము, అనేకరకముల ప్రాణివర్గము, ఇదివరలో పుట్టినది, ఇప్పుడు పుట్టుచున్నది, ఈ సర్వము ఏది గలదో అది ఈ రుద్రు డే. అట్టి రుద్రుని కొరకు నమస్కారమగు గాక!

ఇపుడు శంకరులు ఈ స్తోత్రముయొక్క ఫలమును చెప్పుచున్నారు ---

సర్వాత్మత్వమితి స్ఫుటీకృతమిదం యస్మాదముష్మింస్తవే
తేనాస్య శ్రవణాత్తదర్థమననాద్ధ్యానాచ్చ సంకీర్తనాత్।
సర్వాత్మత్వమహావిభూతిసహితం స్యాదీశ్వరత్వం స్వతః
సిద్ధ్యేత్తత్పునరష్టధా పరిణతం చైశ్వర్యమవ్యాహతమ్ ।। 10

యస్మాత్ - ఎందువలనైతే, అముష్మిన్ - ఈ, స్తవే - స్తోత్రమునందు, ఇతి - ఈ విధముగా, ఇదమ్ - ఈ, సర్వాత్మత్వమ్ - సర్వాత్మభావము (స ర్వము ఆత్మయే), స్ఫుటీకృతమ్ - స్పష్టము చేయబడినదో, ఆ కారణము చే; అస్య - ఈ స్తోత్రముయొక్క, శ్రవణాత్ - వినుట వలన, తదర్థమననాత్ - తత్ - దాని, అర్థ - అర్థముయొక్క, మననాత్ - మననము చేయుట వల న, ధ్యానాత్ - ధ్యానించుట వలన, సంకీర్తనాత్ - చక్కగా కీర్తనము చేయుట వలన, సర్వాత్మత్వమహావిభూతిసహితమ్ - సర్వాత్మత్వ - సర్వాత్మభావము అనే, మహావిభూతి - గొప్ప మహిమతో, సహితమ్ - కూడియున్న, ఈశ్వరత్వమ్ - స్వాతంత్ర్యము, పునః - మరియు, అష్టధా - ఎనిమిది విధములుగా, పరిణతమ్ - పరిణామమును చెందిన, తత్ - అట్టి, అవ్యాహతమ్ - నిరాఘాటమైన, ఐశ్వర్యమ్ చ - ఈశ్వరభావము కూడ, స్వతః - స్వయముగా, సిద్ధ్యేత్ - సిద్ధించును.

సాధకుడు సరియైన గురువు వద్ద ఈ స్తోత్రమును పఠించవలెను. తరు వాత దాని యర్థమును మననము చేయవలెను. తరువాత అదే యర్థ మును ధ్యానించవలెను. ఉపనిషత్సారమగు అద్వైతముపై శ్రద్ధ, అచం చల విశ్వాసము కలుగుట కొరకై ఈ స్తోత్రమును కీర్తన చేయవలెను. ఇట్లు చేసిన సాధకునకు జ్ఞానము కలుగును. జ్ఞానాగ్నిచే ఆతని దుష్కృతముల న్నియు నశించి భేదభావము తొలగుటచే, ఆతడు స్వయముగా ఈశ్వరత్వ మును పొందును. మరియు, అట్టి సాధకునకు అష్టసిద్ధులు లభించును.

అష్టసిద్ధులు ఏవనగా -- 1) అణిమ, అనగా చిన్నగా కాగల్గుట. 2) మహిమ, అనగా పెద్దగా కాగల్గుట. 3) లఘిమ, అనగా తేలికగా యగుట. 4) గరిమ, తేలికయగు వస్తువునకు బరువును కలిగించే శక్తి. 5) ప్రాప్తి, అనగా ఏ స్థలమునకైననూ క్షణములో వెళ్లగలిగే శక్తి. 6) ప్రాకామ్యము, అనగా ఆకాశమునందు ఎగురగల సామర్థ్యము. 7) ఈశిత్వము, అనగా

విశ్వామిత్రుని వలె సృష్టి చేయగల శక్తి. 8) వశిత్వము అనగా సర్వజనులను వశము చేసుకొనే సామర్థ్యము.

శ్వేతాశ్వతరోపనిషత్తు (6-23) ఇట్లు బోధించుచున్నది :

యస్య దేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ । తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః ॥ అనగా భగవంతునియందు, గురువుయందు అచంచల భక్తి విశ్వాసములు గలవానికి ఈ మోక్షోపాయమగు అద్వైతశాస్త్రము సుబోధమగును.

॥ హరిః ఓం తత్సత్, శ్రీకృష్ణార్పణమస్తు ॥

*****

పుస్తకాల్లో దొరకని
వేల ఏళ్లనాటి
అసలైన
ఖడ్గమాలా స్తోత్రం

ఓం ఐం హ్రీం శ్రీం ఐం క్లీం సౌః

ఓం నమః త్రిపురసుందరి

హృదయదేవి, శిరోదేవి, శిఖాదేవి, కవచదేవి, నేత్రదేవి, అస్త్రదేవి
కామేశ్వరి, భగమాలిని, నిత్యక్లిన్నే , భేరుండే, వహ్నివాసిని, మహావజ్రేశ్వరి,
శివదూతి, త్వరితే, కులసుందరి, నిత్యే, నీల పతాకే, విజయే, సర్వమంగళే,
జ్వాలామాలిని, విచిత్రే, శ్రీవిద్యే

దక్షిణామూర్తిమయి , నారాయణమయి, బ్రహ్మమయి, సనకమయి, సనందనమయి,
సనాతనమయి, సనత్కుమారమయి, సనత్సుజాతమయి, వశిష్టమయి, శక్తిమయి,
పరాశరమయి, కృష్ణద్వైపాయనమయి, పైలమయి, వైశంపాయనమయి,
జైమినిమయి, సుమంతుమయి, శ్రీశుకమయి, గౌడపాదమయి, గోవిందమయి,
శ్రీవిద్యా శంకరమయి, పద్మపాదమయి, హస్తామలకమయి , త్రోటకమయి,
సురేశ్వరమయి, విద్యారణ్యమయి , పరమేష్టిగురు శ్రీ ___ మయి, పరమగురు
శ్రీ ___ మయి, స్వగురు శ్రీ ___ మయి

త్రైలోక్యమోహన చక్రస్వామిని, ప్రకటయోగిని –
అణిమా సిద్ధే, లఘిమా సిద్ధే, మహిమా సిద్ధ, ఈశిత్వ సిద్ధే, వశిత్వ సిద్ధే, ప్రాకామ్య సిద్ధే,
భుక్తి సిద్ధ ఇచ్ఛా సిద్ధే, ప్రాప్తి సిద్ధే, సర్వకామ సిద్ధే ;
బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి , మాహేంద్రి, చాముండే, మహాలక్ష్మి ;
సర్వసంక్షోభిణి, సర్వవిద్రావిణి, సర్వాకర్షిణి, సర్వవశంకరి, సర్వోన్మాదిని,
సర్వమహాంకుశే, సర్వఖేచరి, సర్వబీజే, సర్వయోనే, సర్వత్రిఖండే - త్రిపురే

సర్వాశాపరిపూరక చక్రస్వామిని, గుప్తయోగిని –
కామాకర్షిణి, బుద్ధ్యాకర్షిణి, అహంకారాకర్షిణి, శబ్దాకర్షిణి, స్పర్శాకర్షిణి, రూపాకర్షిణి,
రసాకర్షిణి, గంధాకర్షిణి, చిత్తాకర్షిణి, ధైర్యాకర్షిణి, స్మృత్యాకర్షిణి, నామాకర్షిణి,
బీజాకర్షిణి, ఆత్మాకర్షిణి, అమృతాకర్షిణి, శరీరాకర్షిణి – త్రిపురేశి

సర్వసంక్షోభణచక్ర స్వామిని, గుప్తతర యోగిని –

అనంగకుసుమే, అనంగమేఖలే, అనంగమదనే, అనంగమదనాతురే, అనంగరేఖే, అనంగవేగిని, అనంగాంకుశే, అనంగమాలిని - త్రిపుర సుందరి

సర్వసౌభాగ్యదాయక చక్రస్వామిని, సంప్రదాయ యోగిని –

సర్వ సంక్షోభిణి, సర్వ విద్రావిణి, సర్వా కర్షిణి, సర్వా హ్లాదిని, సర్వ సమ్మోహిని, సర్వ స్తంభిని, సర్వ జృంభిణి, సర్వ వశంకరి, సర్వ రంజని, సర్వో న్మాదిని, సర్వార్థ సాధిని, సర్వసంపత్తిపూరిణి, సర్వ మంత్రమయీ, సర్వ ద్వంద్వ క్షయంకరి - త్రిపుర వాసిని

సర్వార్థసాధక చక్రస్వామిని, కుల యోగిని –

సర్వ సిద్ధిప్రదే, సర్వ సంపత్ప్రదే, సర్వ ప్రియంకరి, సర్వ మంగళ కారిణి, సర్వ కామప్రదే, సర్వ దుఃఖ విమోచని, సర్వ మృత్యు ప్రశమని, సర్వ విఘ్న నివారిణి, సర్వాంగ సుందరి, సర్వ సౌభాగ్య దాయిని - త్రిపురా శ్రీః

సర్వరక్షాకర చక్రస్వామిని, నిగర్భయోగిని -

సర్వజ్ఞే, సర్వశక్తే, సర్వైశ్వర్యప్రదాయిని, సర్వజ్ఞానమయి, సర్వవ్యాధి వినాశిని, సర్వాధార స్వరూపే, సర్వపాపహరే, సర్వానందమయి, సర్వరక్షాస్వరూపిణి, సర్వ ఈప్సితార్థప్రదే - త్రిపుర మాలిని

సర్వ రోగ హర చక్రస్వామిని, రహస్య యోగిని –

వశిని, కామేశ్వరి, మోదిని, విమలే, అరుణే, జయిని, సర్వేశ్వరి, కౌళిని - త్రిపురా సిద్ధే

సర్వ సిద్ధి ప్రద చక్రస్వామిని, అతిరహస్యయోగిని –

బాణిని, చాపిని, పాశిని, అంకుశిని, మహాకామేశ్వరి, మహావజ్రేశ్వరి, మహాభగమాలిని – త్రిపురాంబికే

సర్వానందమయచక్రస్వామిని, పరాపరరహస్యయోగిని - మహా మహా కామేశ్వరి మహా శ్రీ చక్ర నగర సామ్రాజ్ఞి మహా రాజ రాజేశ్వరి ప్రతాప భారతి పరబ్రహ్మ స్వరూపిణి నమస్తే నమస్తే నమస్తే నమః - సౌః క్లీం ఐం శ్రీం హ్రీం ఐం



శ్రీచక్రంలో: సర్వానందమయ చక్రం (బిందువు)
మనలో: సహస్రారం వద్ద ధ్యానించాలి
శ్రీచక్రంలో: సర్వ రోగ హర చక్రం (8 త్రిభుజాలు)
సర్వ సిద్ధి ప్రద చక్రం (1 త్రిభుజం)
మనలో: భ్రూమధ్యం , సహస్రారం మధ్యలో ధ్యానించాలి
శ్రీచక్రంలో: సర్వ రక్షాకర చక్రం (10 త్రిభుజాలు)
మనలో: అజ్ఞా చక్రం వద్ద ధ్యానించాలి
శ్రీచక్రంలో: సర్వార్ధ సాధక చక్రం (10 త్రిభుజాలు)
మనలో: విశుద్ధి చక్రం
శ్రీచక్రంలో: సర్వ సౌభాగ్య దాయక చక్రం (14 త్రిభుజాలు)
మనలో: అనాహత చక్రం
శ్రీచక్రంలో: సర్వ సంక్షోభణ చక్రం (అష్ట దళం)
మనలో: మణిపూరక చక్రం
శ్రీచక్రంలో: సర్వాశా పరిపూరక చక్రం (షోడశ దళం)
మనలో: స్వాధిష్టాన చక్రం
శ్రీచక్రంలో: త్రైలోక్య మోహన చక్రం (భూ పురం)
మనలో: మూలాధార చక్రం



అంగన్యాస దేవతలు
తిథి నిత్యా దేవతలు
శిరోదేవి
హృదయదేవి
నేత్రదేవి
అస్త్రదేవి
కవచదేవి
శిఖాదేవి
నిత్య
కులసుందరి
త్వరిత
శివదూతి
మహావజ్రేశ్వరి
నిలపతాక
వహ్నివాసిని
శ్రీవిద్య
విజయ
భేరుండ
సర్వమంగళ
నిత్యక్లిన్న
జ్వాలామాలిని
భగమాలిని
విచిత్ర
కామేశ్వరి

1 వ ఆవరణ | త్రైలోక్య మోహన చక్రము | యోగిని: ప్రకట యోగిని | చక్రేశ్వరి: త్రిపురే

1 వ భూపురం - సిద్ధులు



2 వ భూపురం - అష్ట మాతృకలు



3 వ భూపురం - ముద్రా దేవతలు



2 వ ఆవరణ | సర్వాశాపరిపూరక చక్రము | యోగిని: గుప్త యోగిని | చక్రేశ్వరి: త్రిపురేశి





1. కామాకర్షిణి
2. బుద్ధ్యాకర్షిణి
3. అహంకారాకర్షిణి
4. శబ్దాకర్షిణి
5. స్పర్శాకర్షిణి
6. రూపాకర్షిణి
7. రసాకర్షిణి
8. గంధాకర్షిణి
9. చిత్తాకర్షిణి
10. ధైర్యాకర్షిణి
11. స్మృత్యాకర్షిణి
12. నామాకర్షిణి
13. బీజాకర్షిణి
14. ఆత్మాకర్షిణి
15. అమృతాకర్షిణి
16. శరీరాకర్షిణి

3 వ ఆవరణ | **సర్వసంక్షోభణ చక్రము** | యోగిని: గుప్త తర యోగిని | చక్రేశ్వరి: త్రిపుర సుందరి



1. అనంగకుసుమ
2. అనంగమేఖల
3. అనంగమదన
4. అనంగమదనాతుర
5. అనంగరేఖ
6. అనంగవేగిని
7. అనంగాంకుశ
8. అనంగమాలిని

4 వ ఆవరణ | **సర్వసౌభాగ్యదాయక చక్రము** | యోగిని: సంప్రదాయ యోగిని | చక్రేశ్వరి: త్రిపుర వాసిని





1. సర్వ సంక్షోభిణి
2. సర్వ విద్రావిణి
3. సర్వా కర్షిణి
4. సర్వా హ్లాదిని
5. సర్వ సమ్మోహిని
6. సర్వ స్తంభిని
7. సర్వ జృంభిణి
8. సర్వ వశంకరి
9. సర్వ రంజని
10. సర్వో న్మాదిని
11. సర్వార్థ సాధిని
12. సర్వసంపత్తిపూరిణి
13. సర్వ మంత్రమయీ
14. సర్వ ద్వంద్వ క్షయంకరి

5 వ ఆవరణ | **సర్వార్థసాధక చక్రము** | యోగిని: కుల యోగిని | చక్రేశ్వరి: త్రిపురా శ్రీ



1. సర్వ సిద్ధిప్రద
2. సర్వ సంపత్ప్రద
3. సర్వ ప్రియంకరి
4. సర్వ మంగళ కారిణి
5. సర్వ కామప్రద
6. సర్వ దుఃఖ మోచని
7. సర్వ మృత్యు ప్రశమని
8. సర్వ విఘ్న నివారిణి
9. సర్వాంగ సుందరి
10. సర్వ సౌభాగ్య దాయిని

౬ వ ఆవరణ | **సర్వరక్షాకర చక్రము** | యోగిని: నిగర్భ యోగిని | చక్రేశ్వరి: త్రిపుర మాలిని





1. సర్వజ్ఞ
2. సర్వశక్త
3. సర్వైశ్వర్యప్రద
4. సర్వజ్ఞానమయి
5. సర్వవ్యాధివినాశిని
6. సర్వాధారస్వరూప
7. సర్వపాపహర
8. సర్వానందమయి
9. సర్వరక్షాస్వరూపిణి
10. సర్వ ఈప్సితార్థప్రద

7 వ ఆవరణ | **సర్వ రోగ హర చక్రము** | యోగిని: రహస్య యోగిని | చక్రేశ్వరి: త్రిపురా సిద్ధే



1. వశిని
2. కామేశ్వరి
3. మోదిని
4. విమలే
5. అరుణ
6. జయిని
7. సర్వేశ్వరి
8. కౌళిని

౮ వ ఆవరణ | **సర్వ సిద్ధి ప్రద చక్రము** | యోగిని: అతిరహస్య యోగిని | చక్రేశ్వరి: త్రిపురాంబికే





శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్

శ్రీ లలితా సహస్రనామ స్తోత్రన్యాసః

అస్యశ్రీ లలితా సహస్రనామ స్తోత్ర మాలా మన్త్రస్య, వశిన్యాది వాగ్దేవతా ఋషయః, అనుష్టుప్ఛన్దః, శ్రీ లలితామహాత్రిపురసుందరీ దేవతా ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగః...

ధ్యానమ్

సిన్దూరారుణవిగ్రహాం త్రినయనాం మాణిక్య మౌలిస్ఫురత్,
తారానాయకశేఖరాం స్మితముఖీమాపీనవక్షోరుహామ్,
పాణిభ్యామలిపూర్ణ రత్నచషకం రక్తోత్పలం బిభ్రతీం,
సౌమ్యాం రత్నఘటస్థ రక్తచరణాం ధ్యాయేత్పరామంబికామ్.

అరుణాం కరుణాతరంగితాక్షీం
ధృతపాశాంకుశ పుష్పబాణచాపామ్
అణిమాదిభిరావృతాం మయూఖైః
అహమిత్యేవ విభావయే భవానీమ్.

ధ్యాయేత్ పద్మాసనస్థాం వికసితవదనాం పద్మపత్రాయతాక్షీం
హేమాభాం పీతవస్త్రాం కరకలిత లసద్ధేమ పద్మాం వరాంగీమ్
సర్వాలంకారయుక్తాం సతతమభయదాం భక్తనమ్రాం భవానీం
శ్రీవిద్యాం శాన్తమూర్తిం సకలసురనుతాం సర్వసంపత్ప్రదాత్రీమ్.

సకుంకుమవిలేపనామళికచుమ్బి కస్తూరికాం
సమన్దహసితేక్షణాం సశరచాపపాశాంకుశామ్,
అశేషజనమోహినీమ్ అరుణమాల్యభూషోజ్జ్వలాం
జపాకుసుమభాసురాం జపవిధౌ స్మరేదమ్బికామ్.

లమిత్యాది పంచపూజా

లం- పృథ్వీ తత్త్వాత్మికాయై శ్రీ లలితాదేవ్యై గంధం పరికల్పయామి.
హం- ఆకాశ తత్త్వాత్మికాయై శ్రీ లలితాదేవ్యై పుష్పం పరికల్పయామి.
యం- వాయు తత్త్వాత్మికాయై శ్రీ లలితాదేవ్యై ధూపం పరికల్పయామి.
రం- వహ్ని తత్త్వాత్మికాయై శ్రీలలితాదేవ్యై దీపం పరికల్పయామి.
వం- అమృత తత్త్వాత్మికాయై శ్రీ లలితాదేవ్యై అమృత నైవేద్యం పరికల్పయామి.
సం- సర్వ తత్త్వాత్మికాయై శ్రీ లలితాదేవ్యై తాంబూలాది సర్వోపచారాన్ పరికల్పయామి.

శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్

శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ,
చిదగ్నికుండసమ్భూతా దేవకార్యసముద్యతా. –1

ఉద్యద్భానుసహస్రాభా చతుర్బాహుసమన్వితా,
